క్లుప్తంగా

5కె రన్ విజయవంతం చేయండి



మాట్లాడుతున్న ఆర్డీఓ హనుమ నాయక్

మంథని: ప్రజల్లో ఓటుహక్కుపై అవగాహన కోసం 19న మంథనిలో 5కే రన్ నిర్వహిస్తున్నట్లు మంథని ఆర్డీఓ హనుమ నాయక్ తెలిపారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో గురువారం రెవెన్యూ, పోలీస్, మున్సిపాలిటీ, పంచాయతీరాజ్, ఐసీడీఎస్, ఇతర శాఖలతో ఆయన సమావేశమయ్యారు. 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలని, అలాగే ఓటరుగా నమోదైన వారంతా ఓటుహక్కు వినియోగించుకోవాలన్నారు. ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానం నుంచి బొక్కలవాగు, పెట్రోల్ పంపు మీదుగా తిరిగి అంబేడ్కర్ చౌక్, బస్సు డిపో వరకు వెళ్లి మైదానం చేరుకుంటుందని పేర్కొన్నారు.

బీఎస్పీలో చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ప్రసన్నకుమార్

జ్యోతినగర్: బీఎస్పీ పార్టీలో మల్కాపూర్ గ్రామానికి చెందిన పలువురు చేరారు. ఈ మేరకు గురువారం రామగుండం కార్పొరేషన్ ఐదో డివిజన్ మల్కాపూర్‌లో రామగుండం నియోజకవర్గ అధ్యక్షుడు కాసిపేట స్వామి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ బీఎస్పీ ఇన్‌చార్జి గోలివాడ ప్రసన్నకుమార్ పాల్గొని పార్టీలో చేరిన వారి కండువా కప్పి స్వాగతించారు. బీఎస్పీ కార్మిక విభాగం కార్పొరేషన్ కన్వీనర్ సిరికొండ సది, అంతర్గాం మండల అధ్యక్షుడు చిలుక రామ్మూర్తి, మహిళా నాయకురాలు గోలివాడ సరిత, తోకల రమేశ్, పార్టీలో చేరిన పిట్టల వెంకటేశ్, ముత్తవేన దుర్గయ్య, జిల్లాల కుమార్, ముత్తవేన తిరుపతి, జిల్లాల సంతోష్, ముత్తవేన సమ్మయ్య ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత



నగదు అందజేస్తున్న స్నేహితులు

ముత్తారం: ముత్తారం మండలం కేశనపల్లికి చెందిన పెరుక కృష్ణ(36) ఇటీవల గుండెపోటుతో మృతిచెందాడు. కాగా కృష్ణతోపాటు పదో తరగతి చదువుకున్న స్నేహితులు చేయూత నివ్వడానికి ముందుకు వచ్చారు. ముత్తారం ప్రభుత్వ జెడ్పీ పాఠశాలలో చదివిన 2003–04 బ్యాచ్‌కు చెందిన 18మంది స్నేహితులు కలిసి జమచేసిన రూ.18వేల నగదును నూనె రాజేందర్, బాలగని కిరణ్ గురువారం మృతుడి భార్య స్వప్నకు అందజేశారు.

కల్వర్టు నిర్మాణ పనులు ప్రారంభం



నిర్మాణ పనులు చేయిస్తున్న అధికారులు

సాక్షి ఎఫెక్ట్

ముత్తారం: మండలంలోని కేషనపల్లిలో మంథని–ముత్తారం ఆర్అండ్‌బీ రోడ్డు ఎస్సారెస్పీ కాలువ గోడ ఇటీవల కురిసిన భారీ వర్షానికి కూలింది. ప్రమాదకరంగా కల్వర్టు అని 14న ‘సాక్షి’లో ప్రచురితమైన కథనానికి ఆర్అండ్‌బీ అధికారులు స్పందించి నిర్మాణ పనులు చేపట్టారు. కల్వర్టు నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయలని స్థానికులు కోరుతున్నారు.

వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలి

ధర్మారం: ధర్మారం మండలం కొత్తూరు గ్రామంలో 18న ఎల్ఎం కొప్పుల సోషల్ సర్వీస్ చైర్‌పర్సన్ కొప్పుల స్నేహలత ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని పంచాయతీ కార్యాలయంలో గురువారం సర్పంచు మల్లేశం ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరించారు. కొన్ని రోజులుగా గ్రామస్తులు విషజ్వరాలతో బాధపడుతున్నందున ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని గ్రామస్తులు వచ్చి వైద్యపరీక్షలు చేయించుకోవాలని సర్పంచు కోరారు. ట్రస్టు కోఆర్డినేటర్లు డాక్టర్ ప్రతాప్, గంగాధర్, రాజేశం, ఆకుల సురేశ్, మాజీ సర్పంచ్ మద్దెల నర్సయ్య, సాగల కొమరేశం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం



సీజ్ చేసిన వాహనాలను చూపిస్తున్న పోలీసులు

ముత్తారం: సమాజంలో జరుగుతున్న నేరాల నియంత్రణ కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నట్లు మంథని సీఐ గడిగొప్పుల సతీశ్ అన్నారు. ముత్తారం మండలం ఖమ్మంపల్లిలో పోలీసుశాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్‌లో సీఐ పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో కొత్త వ్యక్తులు, నేరస్తులు సంచరించినప్పుడు పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. గ్రామాల్లో యువత అసాంఘిక శక్తుల వైపు మొగ్గు చూపి తమ బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. గ్రామంలో సంబంధిత ధ్రువీకరణ పత్రాలు లేని 35 బైక్‌లు, ఒక టాటా ఏసీ వాహనాన్ని సీజ్ చేసినట్లు సీఐ తెలిపారు. ముత్తారం, రామగిరి, మంథని ఎస్సైలు మధూసుధన్‌రావు, రవిప్రసాద్, రాణి పాల్గొన్నారు.

మహనీయుల చరిత్ర తెలుసుకోవాలి



అవగాహన కల్పిస్తున్న రుద్రోజు శ్రీనివాస్

రామగుండం: దేశ సమగ్రతకు పాటుపడిన మహనీయుల చరిత్రను యువత తెలుసుకోవాలని హిందూ వాహిని ప్రాంత ఉపాధ్యక్షుడు రుద్రోజు శ్రీనివాస్ అన్నారు. రామగుండంలోని శ్రీభక్తాంజనేయస్వామి ఆలయంలో అఖండ భారత్ సంకల్ప దివాస్ నిర్వహించారు. భరతమాత చిత్రపటానికి దీపారాధన చేశారు. హిందుసమగ్రతకు పాటుపడిన శివాజీ మహారాజ్, వివేకానందస్వామి, రుద్రమదేవి, చంద్రశేఖర్ ఆజాద్, లాలాజలపతిరాయ్, అల్లూరి సీతారామరాజు చరిత్రను వివరించారు. కార్యక్రమంలో హిందూవాహిని రామగుండం ప్రాంత ఉపాధ్యక్షుడు పైతరి రాజు, జిల్లా సంయోజకులు రాగం శ్రీధర్, సహ సంయోజకులు సాయినాథ్‌లతో పాటు అధిక సంఖ్యలో యువత హాజరయ్యారు.

ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు గుణపాఠం తప్పదు



ప్రచారంలో విజయరమణారావు

ఓదెల: రానున్న ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు గుణపాఠం తప్పదని మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. మండలంలోని అబ్బిడిపల్లెలో గడపగడపకు కాంగ్రెస్ ప్రచారం చేపట్టారు. పార్టీ అధికారంలోకి వస్తుందని, సామాన్యులకు సంక్షేమ పథకాలు అందిస్తుందన్నారు. నాయకులు కొమురయ్య, రాజేశ్ ఉన్నారు.

సెకండ్ ఏఎన్ఎంలను క్రమబద్ధీకరించాలి

పెద్దపల్లిరూరల్: సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని విజయరమణారావు డిమాండ్ చేశారు. వారికి సంఘీభావం ప్రకటించారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలి



వినతిపత్రం ఇస్తున్న నాయకులు

పెద్దపల్లిరూరల్: అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ పథకాలను వర్తింపజేయాలని రాష్ట్ర నాయకుడు చిలారపు పర్వతాలు, బీజేపీ పట్టణ, మండల అధ్యక్షులు రాజం మహంత, మేకల శ్రీనివాస్ కోరారు. ఈమేరకు గురువారం తహసీల్దార్ రాజ్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారికి అందించాలన్నారు. తొలివిడతగా పంపిణీ చేసిన బీసీబంధు పథకం కేవలం అధికార పార్టీ కార్యకర్తలకే పరిమితమైందని ఆరోపించారు. మలి విడతలో అయిన అర్హులైన నిరుపేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాయకులు దాడి సంతోష్, తంగెడ రాజేశ్వరరావు, పొల్సాని సంపత్‌రావు, ఎర్రోళ్ల శ్రీకాంత్, గుంటికుమార్, పడల శ్రీనివాస్, రవితేజ, రమేశ్, శివన్న, ప్రభాకర్, శివ, తిరుపతి పాల్గొన్నారు.

ఐరిస్ మిషన్ ఏర్పాటు చేయాలి

రామగిరి: భవన నిర్మాణ కార్మికులకు లేబర్ కార్డుల కోసం ఐరిస్ మిషన్ ఏర్పాటు చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు చిలువేరు స్వామి డిమాండ్ చేశారు. కల్వచర్లలో గురువారం ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు లేబర్ కార్డు కోసం మీ సేవా కేంద్రాలకు వెళ్తే వేలిముద్రలు సరిగా పనిచేయక ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. కార్మికశాఖ ఆధ్వర్యంలో నూతన లేబర్‌కార్డు కోసం ప్రభుత్వం ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించగా మీ సేవా కేంద్రాలకు వెళ్తే బయోమెట్రిక్ నమోదు కావడం లేదన్నారు. అధికారులు స్పందించి ఐరిష్ మిషన్ ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని కోరారు.

త్రీడీ కళాకారుడికి సన్మానం



సన్మానిస్తున్న పాఠశాల యాజమాన్యం

మంథని: అంతర్జాతీయ స్థాయి భారతీయ ఖ్యాతి చాటి స్వదేశానికి తిరిగివచ్చిన త్రీడీ కళాకారుడు మంథనికి చెందిన సింగారపు శివరామకృష్ణను గురువారం మంథనిలో సన్మానించారు. స్థానిక ప్రైవేటు పాఠశాల కాకతీయ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శివరామకృష్ణతో పాటు ఆయన తల్లిదండ్రులను పాఠశాల యాజమాన్యం సత్కరించింది. పాఠశాల ప్రిన్సిపాల్ ప్రదీప్‌రెడ్డి, డైరెక్టర్లు తమ్మల రవికిరణ్‌రెడ్డి, శ్రావణ్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

✦ మల్లన్న సన్నిధిలో ప్రత్యేక పూజలు

ఓదెల: ఓదెల మల్లికార్జునస్వామి దేవస్థానంలో శ్రావణమాసం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు వీరభద్రయ్య గురువారం తెలిపారు. శ్రావణమాసం సందర్భంగా భక్తులు రూ.2వేలు చెల్లిస్తే గోత్రనామాలతో అభిషేకం చేయనున్నట్లు పేర్కొన్నారు. అలాగే సెప్టెంబర్ 11న జరిగే లక్షబిల్వార్చన కార్యక్రమంలో పాల్గొనవచ్చన్నారు.

✦ కలెక్టరేట్ ఎదుట ఏఐటీయూసీ ధర్నా

పెద్దపల్లిరూరల్: జిల్లాలోని ప్రభుత్వాసుపత్రుల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు వర్కర్లను పర్మినెంట్ చేయాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం అడిషనల్ కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. కాంట్రాక్ట్ వర్కర్లను ఎందుకు రెగ్యులర్ చేయడం లేదని నాయకులు సునిల్, సదానందం ప్రశ్నించారు. నాయకులు వైనాల రవి,ఐలయ్య, సుశీల, లక్ష్మి, పెరుగు శ్రీనివాస్, బుద్దుల రమేశ్, చందు, మానస పాల్గొన్నారు.

✦ నూతన కమిటీ ఎన్నిక

యైటింక్లయిన్‌కాలనీ: ఆర్జీ–2 ఏరియా ఏఐటీయూసీ నూతన కమిటీని ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య ప్రకటించారు. ఆర్జీ–2 ఏరియా యైటింక్లయిన్‌కాలనీ కమ్యూనిటీ హాల్‌లో బుధవారం నిర్వహించిన 5వ మహాసభలో కమిటీని ప్రకటించారు. ఈ మేరకు గురువారం వారికి నియామక పత్రాలు అందజేశారు. ఆర్జీ–2 బ్రాంచ్ కార్యదర్శిగా జిగురు రవీందర్, సహాయ కార్యదర్శులుగా శ్యాంసన్, సాంబశివరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు.

✦ పశువులకు గాలికుంటు నివారణ టీకా

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని లక్ష్మీపురం, పెద్దంపేట గ్రామాల్లో గురువారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకా వేశారు. లక్ష్మీపురంలో 97, పెద్దంపేటలో 147 పశువులకు టీకా వేశారు. సర్పంచ్ బండ రవీందర్‌రెడ్డి, జేఏఈవో అక్బర్‌పాషా, గోపాలమిత్ర తిరుపతి పాల్గొన్నారు.

✦ నీటిశుద్ధి యంత్రం అందజేత

కాల్వశ్రీరాంపూర్: స్థానిక ఎస్సీ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ఎస్బీఐ కాల్వశ్రీరాంపూర్ బ్రాంచ్ మేనేజర్ రాహుల్ నీటి శుద్ధి యంత్రాన్ని అందజేశారు. హెచ్ఎం ఈర్ల సమ్మయ్య, పేరెంట్స్ ఎస్బీఐ మేనేజర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్ ఆడెపు శ్రీదేవి, ఎంపీటీసీ మాదాసు సువర్ణ, ఉపసర్పంచ్ కరుణాకర్‌రావు పాల్గొన్నారు.

✦ దరఖాస్తులు ఆహ్వానం

రామగిరి: ఆర్జీ–3 డివిజన్, ఏపీఏ సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించే వృత్తి శిక్షణ కోర్సులకు శిక్షణ అందించే ట్రినర్ కొరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఆర్జీ–3, ఏపీఏ జీఎంలు సుధాకర్‌రావు, వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. వృత్తి శిక్షణ కోర్సులైన టైలరింగ్, మగ్గం వర్క్స్, బ్యూటీషియన్, ఫ్యాషన్ డిజైనింగ్, కంప్యూటర్ డీటీపీ, క్లాత్, జూట్, బంజారా బ్యాగ్స్ తయారీ మొదలగు శిక్షణ కోర్సులకు శిక్షణ అందించేందుకు ఆసక్తి గల సింగరేణి ఉద్యోగుల మహిళా కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంతాల మహిళలు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుతో పాటు విద్యార్హత ధ్రువీకరణ పత్రాలు, ఆధర్‌కార్డు జిరాక్స్, సంబంధిత రంగంలో అనుభవ ధ్రువీకరణ పత్రాలు, రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలతో 30వ తేదీ సాయంత్రం 5గంటలలోపు జీఎం కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

✦ నేత్రదాత కుటుంబానికి అభినందన పత్రం

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీకి చెందిన తౌటం నారాయణ ఇటీవల మృతి చెందగా కుటుంబ సభ్యులు ఆయన నేత్రాలను దానం చేశారు. సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం నేత్రదాత సంస్మరణ సభ నిర్వహించి కుటుంబ సభ్యులకు ఫౌండేషన్ ప్రతినిధులు అభినందన పత్రం అందజేశారు.

వచ్చే ఎన్నికల్లో బీజేపీదే విజయం

పెద్దపల్లిరూరల్: రానున్న ఎన్నికల్లో పెద్దపల్లిలో కాషాయజెండా ఎగురుతుందని మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి అన్నారు. జిల్లాకేంద్రంలో బీజేపీ ముఖ్య కార్యకర్తలతో సమావేశమయ్యారు. సీఎం కేసీఆర్ అరాచకపాలనను అంతమొందించడం బీజేపీకే సాధ్యమన్నారు. ఈనెల 21న ఎలిగేడు మండలం ర్యాకలదేవ్‌పల్లిలోని రామలింగేశ్వర స్వామి ఆలయం నుంచి ఎన్నికల శంఖారావం పూరించనున్నట్లు పేర్కొన్నారు. నాయకులు అర్జున్ రావు, ఠాకూర్ రామ్‌సింగ్, కాసర్ల జనార్దన్‌రెడ్డి, పిన్నింటి రాజు, కొంతం శ్రీనివాస రెడ్డి, చిలువేరు ఓదెలు, వెల్లంపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వచ్చే నెల 11 నుంచి జోనల్‌స్థాయి క్రీడలు

మంథని: వచ్చే నెల 11 నుంచి 13వ తేదీ వరకు మూడురోజుల పాటు జోనల్ స్థాయి క్రీడలు నిర్వహించనున్నట్లు మంథని మండల విద్యాధికారి దాసరి లక్ష్మి తెలిపారు. మంథని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం మంథని, ముత్తారం, రామగిరి, కమాన్‌పూర్ మండలాల వ్యాయామ ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులతో ఆమె సమావేశమయ్యారు. వచ్చే నెల 11న బాలికల విభాగంలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, 12న బాలుర విభాగంలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ అలాగే 13న బాల, బాలికలకు అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జోనల్ సెక్రటరీ మాధురి, హెచ్ఎం శ్రీదేవి, పీఈటీలు శ్రీనివాస్, ప్రకాశ్, సయ్యద్ ఖాజా, మాధవి ఉన్నారు.

వాహనాల తనిఖీ



తనిఖీ చేస్తున్న పోలీసులు

జూలపల్లి: మండల కేంద్రంతో పాటు గ్రామాలకు వెళ్లే రహదారుల్లో గురువారం పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాహనాలకు అనుమతి పత్రాలు లేనివాటికి జరిమానా విధించి మరోసారి తప్పు లేకుండా చూసుకోవాలని హెచ్చరించారు. డ్రైవింగ్ లైసెన్సులు, సరైన అనుమతి పత్రాలు వెంట ఉంచుకోవాలని తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. తనిఖీల్లో హెచ్‌సీ శ్రావణ్‌కుమార్, సిబ్బంది ఉన్నారు.

పొత్కపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో..

ఓదెల: పొత్కపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని కనగర్తి, మడక, పొత్కపల్లి గ్రామాల్లో ఎస్సై నూతి శ్రీధర్ ఆధ్వర్యంలో వాహనాలను గురువారం తనిఖీ చేశారు. అనుమతి లేని వాహనాలకు జరిమానా విధించారు.


బీఆర్ఎస్ ఉప సర్పంచుల రహస్య భేటీ

ఎలిగేడు: క్షేత్రస్థాయిలో కష్టపడి పనిచేసినా గుర్తింపు దక్కడం లేదని బీబీఆర్ఎస్ మండల ఉపసర్పంచులు అసహనానికి గురవుతున్నట్లు సమాచారం. ఎలిగేడు మండల కేంద్రంలో గురువారం మండల పరిధిలోని పలు గ్రామాల బీఆర్ఎస్ ఉపసర్పంచులు రహస్యంగా భేటీ అయినట్లు విశ్వసనీయ సమాచారం. పార్టీ కోసం కష్టపడి పని చేసినా సరైన గుర్తింపు ఉండడం లేదని ఉప సర్పంచులు అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. పలువురు ఉప సర్పంచులు మూకుమ్మడిగా బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి పార్టీని వీడేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. రహస్య భేటీ గురించి తెలుసుకున్న పార్టీ డివిజన్ నాయకత్వం ఉపసర్పంచ్‌లతో మంతనాలు జరుపుతున్నట్లు స్థానికంగా చర్చించుకుంటున్నారు.

ఎస్సైకి సన్మానం

రామగుండం: ఇటీవల రామగుండం ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన వెంకట్‌ను గురువారం ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు సన్మానించారు. ప్రతినిధులు అంజయ్య, సుదర్శన్, శ్యాంసుందర్, శివప్రసాద్, ధనుంజయ, శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, వేణుగోపాల్, సత్యనారాయణ ఉన్నారు.

అప్పన్నపేట ఘటన బాధ్యత ప్రభుత్వానిదే



నిరసన తెలుపుతున్న నాయకులు

పెద్దపల్లిరూరల్: మండలంలోని అప్పన్నపేట శివారులో మధ్యప్రదేశ్‌కు చెందిన మైనర్ బాలికపై సామూహిక అత్యాచార ఘటనకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి ఉష డిమాండ్ చేశారు. పట్టణంలోని బస్టాండ్ వద్ద మహిళలతో కలిసి నిరసన తెలిపారు.

అత్యాచారానికి పాల్పడ్డ దోషులను శిక్షించాలి

పెద్దపల్లిరూరల్: అప్పన్నపేటలో జరిగిన సామూహిక అత్యాచార ఘటనలో దోషులైన వారిని కఠినంగా శిక్షించాలని పౌరహక్కుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. అప్పన్నపేటలో మధ్యప్రదేశ్‌కూలీలు నివాసముండే ప్రాంతాన్ని గురువారం సందర్శించారు. నారాయణ, కుమారస్వామి, సుచరిత, వినోద్, రాజలింగయ్య, రాజయ్య, గుమ్మడి కొమురయ్య, మల్లేశం ఉన్నారు.

నగర సమస్యలు పరిష్కరించండి



కమిషనర్‌తో చర్చిస్తున్న నాయకులు

కోల్‌సిటీ: రామగుండం నగరపాలక సంస్థలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ నాయకులు మున్సిపల్ కమిషనర్ సీహెచ్.నాగేశ్వర్‌ను కోరారు. ఈ మేరకు గురువారం మున్సిపల్ కమిషనర్‌తో ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ నాయకుడు మద్దెల దినేశ్ చర్చించారు. ఎస్టీపీల నిర్మాణంలో ఆలస్యం, సెంట్రల్ లైబ్రరీ ఏర్పాటు, విఠల్‌నగర్‌లో అర్ధంతరంగా ఆగిపోయిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులు, ప్రశాంత్‌నగర్‌లోని మినీ ట్యాంక్‌బండ్ నిర్మాణ పనులు, షాపింగ్ కాంప్లెక్స్ నిరుపయోగం, గోదావరి బ్రిడ్జిపై ఫెన్సింగ్ ఏర్పాటు, కోనోకార్పస్ చెట్ల తొలగింపు, స్ట్రీట్‌లైట్ల సమస్య, పారిశుధ్యం అస్తవ్యస్తం, మంచినీటి సరఫరా తదితర సమస్యల పరిష్కారంపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

‘సతులకు బదులు పతులు’



వేదికపై మహిళా ప్రజాప్రతినిధుల భర్తలు

కోల్‌సిటీ: మహిళా సాధికారత మాటల్లోనే గానీ.. చేతల్లో కనిపించడం లేదు. రామగుండం నగరపాలక సంస్థలో గురువారం పట్టణ సమాఖ్య నూతన కమిటీ నిర్వహించిన మొదటి సమావేశానికి మహిళా ప్రజాప్రతినిధులకు బదులు వారి భర్తలు హాజరు కావడం విమర్శలకు తావిస్తోంది. సమావేశంలో ఎమ్మెల్యే కోరుకంటి చందర్, మేయర్ అనిల్‌కుమార్, డిప్యూటీ మేయర్ అభిషేక్‌రావుతోపాటు కార్పొరేటర్లు జనగామ కవిత సరోజిని, కన్నూరి సతీశ్, కమిషనర్ సీ.హెచ్.నాగేశ్వర్ హాజరయ్యారు. ఇద్దరు మహిళా ప్రజాప్రతినిధులకు బదులు వారి భర్తలు హాజరుకావడంతోపాటు వేదికపై కూర్చోవడం, ఎవరూ అభ్యంతరం చెప్పకపోవడం గమనార్హం.

ఉద్యమకారుల సదస్సు విజయవంతం చేయాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఐలయ్యయాదవ్

ఓదెల: హైదరాబాద్‌లోని ఇందిరపార్క్ వద్ద 20న జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సును విజయవంతం చేయాలని ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు గుండేటి ఐలయ్యయాదవ్ కోరారు. మండలంలోని కొలనూర్ రైల్వేగేట్ సమీపంలో గురువారం ఆత్మగౌరవ సదస్సు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ ఉద్యమకారుల సదస్సుకు అధికసంఖ్యలో తరలిరావాలన్నారు. తెలంగాణ ఉద్యమకారుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు గట్టు రాము, జీగురు రాజేందర్, సమ్మయ్య, కనుకయ్య, సుధాకర్, రాజు, సదయ్య, సంపత్ పాల్గొన్నారు.

చలో హైదరాబాద్ జయప్రదం చేయండి

ఎలిగేడు: తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సు 20న హైదరాబాద్‌లో నిర్వహించనున్నట్లు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు బింగి రాజు అన్నారు. ఎలిగేడు మండల కేంద్రంలో గురువారం పోస్టర్ ఆవిష్కరించారు. కవ్వంపెల్లి రాము, బోయిని సతీశ్, ఇరుకుల్ల రవి, న్యాతరి పోషన్న, వినోద్, లచ్చయ్య, మండల శ్రీశైలం, బాసంపల్లి శ్రీనివాస్, అంజయ్య పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలం



తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీజేపీ నిరసన

రామగుండం: ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, వివిధ రకాల పథకాల పేరుతో ప్రజలను మభ్యపెడుతూ సీఎం కేసీఆర్ రాజకీయ లబ్ధి పొందుతున్నారని బీజేపీ రాష్ట్ర నాయకుడు సోమారపు అరుణ్‌కుమార్ ఆరోపించారు. ఈ మేరకు గురువారం రామగుండం తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీజేపీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. నిరసనలో బీజేపీ బీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పిడుగు కృష్ణ, లావణ్య, మల్లేశ్, రేణుక, స్వరూప, శ్రీనివాస్, సంజీవ్, సతీశ్, డేవిడ్, ప్రవీణ్, ధర్మపురి పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలు అమలు చేయాలి

సుల్తానాబాద్: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు వేల్పుల రాజన్న పటేల్ కోరారు. మండలకేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు కూకట్ల నాగరాజు, సీనియర్ నాయకులు సదయ్య, వనజ, రమేశ్, సతీశ్, సతీశ్, మహేశ్‌పటేల్, శంకరయ్య, శ్రీనివాస్, శ్రీకాంత్, కిరణ్, చందు, రవి, రఘు, కొమురయ్య, రమేశ్, శ్రీనివాస్, రామచందర్ పాల్గొన్నారు.

జెడ్పీచైర్మన్‌పై ఆరోపణలు సరికాదు

కమాన్‌పూర్: జెడ్పీచైర్మన్ పుట్ట మధుపై కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెంచికల్‌పేట గ్రామానికి చెందిన అనవేన వేణు ఆరోపణలు చేయడం సరికాదని పెంచికల్‌పేట సర్పంచ్ కొండ వెంకటేశ్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పుట్ట మధు అనవేన వేణును గుర్తించి ఏఎంసీ డైరెక్టర్‌గా అవకాశం కల్పిస్తే తన స్వప్రయోజనాల కోసం పార్టీకి రాజీనామా చేసి ఆరోపణలు చేయడం సరికాదన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు ఎద్దు రాజయ్య, గొడిసెల సంపత్, పిడుగు ఓదెలు, పవన్ కల్యాణ్ ఉన్నారు.

మానసిక ఒత్తిడిని అధిగమించాలి

జూలపల్లి: విద్యార్థులు ఉన్నత లక్ష్య సాధనలో మానసిక ఒత్తిడిని అధిగమించాలని మానసిక వైద్య నిపుణురాలు మైథిలి సూచించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక అరోగ్య కేంద్రంలో గురువారం 15 మంది మానసిక రోగులకు కౌన్సెలింగ్ చేసి మందులు పంపిణీ చేశారు. అనంతరం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులు చదువులో ఒత్తిడిని జయించి ఉన్నత లక్ష్యాలు సాధించడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. మండల వైద్యాధికారి సంపత్‌రెడ్డి, వసంత, హెచ్ఎం ఉన్నారు.

ప్రజల్ని తప్పుదోవ పట్టించేలా ప్రచారం

మంథని: నియోజకవర్గంలో కొంత మంది నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని బీఆర్ఎస్ యూత్ మండలాధ్యక్షుడు కొండ రవీందర్ అన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గురువారం ఆయన మాట్లాడారు. మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు కొంత మంది నాయకులను అడ్డుపెట్టుకొని జెడ్పీచైర్మన్ పుట్ట మధుపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. పట్టణ యూత్ అధ్యక్షుడు రమేశ్, నాయకులు అశోక్, సురేశ్, సతీశ్, రమేశ్, వలీ ఉన్నారు.

ముదిరాజ్‌లకు రాజకీయ ప్రాధాన్యం కల్పించాలి



సన్మానిస్తున్న నాయకులు

జూలపల్లి: ముదిరాజ్‌లకు జనాభా దామాషాలో అన్ని రాజకీయ పార్టీలు ప్రాముఖ్యం ఇచ్చి ఎన్నికల్లో సీట్లు కేటాయించాలని ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు, కౌన్సిలర్ కొలిపాక శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గురువారం మత్స్య సహకారం సంఘం జిల్లా అధ్యక్షుడు కొలిపాక నర్సయ్య సన్మానం, సభ్యుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. నియోజకవర్గంలో 60వేల ముదిరాజ్ ఓటర్లు ఉన్నా పార్టీలు ప్రాధాన్యం కల్పించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ చిరంజీవి, సర్పంచ్ ఈర్ల మల్లేశం, ఉపసర్పంచులు బొజ్జ శ్రీనివాస్, నర్సింగం, జెట్టి సతీశ్, జిల్లా డైరెక్టర్ స్వామి, సాగంటి రవి, బొజ్జ కనుకయ్య, కొమురయ్య, ఈర్ల స్వామి, చొప్పరి రవి, కూసి రాజయ్య ఉన్నారు.